# నిధుల మంజూరు పై హర్షం!

**సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 06:** మండల కేంద్రమైన శివ్వంపేట ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి మూడు లక్షలు నిధులు మంజూరు చేసినందుకు నర్సాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి గ్రామ సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్,పాలకవర్గం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా,మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్ సహకారంతో నిధులు మంజూరైనాయని అన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ కాలనీలో కొంతమేర సిసి రోడ్ల ఇబ్బందులు తీరనున్నట్లు అన్నారు.




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

మంగళవారం 7 జూలై 2026 పేజీలు : 8

## మహిళా సంక్షేమ కార్యక్రమాల

# ప్రచారంపై ఫోకస్

**మంత్రి దామోదర్ రాజనర్సింహతో మహిళా కాంగ్రెస్ ఇన్‌చార్జి మయూరి సింగ్ భేటీ**



**అందోలు, (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమం, సాధికారత కోసం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో మరింత ప్రభావవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మహిళా కాంగ్రెస్ కార్యాచరణను వేగవంతం చేయనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి, తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి మయూరి సింగ్ హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత కోసం చేపట్టిన కార్యక్రమాల అమలు, వాటిని ప్రజలకు చేరవేసే విధానాలపై చర్చించారు. ముఖ్యంగా వైద్య, ఆరోగ్య రంగంలో మహిళలకు అందుతున్న సేవలు, - మిగతా3లో

## ఖబ్రస్తాన్ గేటు వద్ద కష్టాలకు

# ఇక చెక్?



**క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రజాప్రతినిధులు**

**-- శాశ్వత పరిష్కారంపై హామీ**




**అందోలు, (ప్రజాజ్యోతి):** అందోలు–జోగిపేట మున్సిపల్ పట్టణంలోని ముస్లిం ఖబ్రస్తాన్ ప్రధాన ద్వారం వద్ద వర్షం పడిన ప్రతిసారీ నీరు నిలిచి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యపై సోమవారం అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. అంత్యక్రియల కోసం వచ్చే కుటుంబాలు, స్థానికులు బురద, నీటి నిల్వల మధ్య ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, 16వ వార్డు కౌన్సిలర్ శ్రీను, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, ఖబ్రస్తాన్ అధ్యక్షుడు మహమ్మద్ జీషాన్, - మిగతా3లో

# ఎస్ఐఆర్ కార్యక్రమ విజయవంతానికి రాజకీయ పార్టీలు సహకరించాలి



**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూలై 6:--** జిల్లాలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితాను రూపొందించేందుకు అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండులతో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ కార్యక్రమంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 94 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని, గ్రామీణ ప్రాంతాల్లో - మిగతా3లో

# స్వర్గీయ ప్రజా గాయకులు గద్దర్ ఆశయాలను కొనసాగించాలి

## తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ జీవి వెన్నెల



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 06:** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణానికి చెందిన స్వర్గీయ ప్రముఖ ప్రజా గాయకులు గుమ్మడి విట్టల్ (గద్దర్) ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని మన రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ జీవి వెన్నెల అన్నారు.సోమవారం నాడు ఓటర్ నమోదు సమీక్ష సమావేశానికి మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రానికి రావడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్గీయ ప్రముఖ ప్రజా గాయకులు తెలంగాణ ప్రజలను చైతన్యపరిచిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. అనంతరం ఆమె శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చేరుకున్నారు.అదే గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్, నివాసానికి వెళ్లారు.ఈ సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల.ప్రముఖ సంఘ సేవకులు బండారు గంగాధర్,మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి.మెదక్ జిల్లా వ్యాప్తంగా గద్దర్ ఆశయాలను కొనసాగిస్తూనే అన్ని ప్రాంతాలలో కమిటీలు వేస్తూ విగ్రహాల ఆవిష్కరణ విషయాలపై రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల బండారు గంగాధర్,ఇద్దరి మధ్య చర్చలు జరిగాయి.ఈ సందర్భంగా బండారు గంగాధర్ తన నివాసంలో వెన్నెలను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి,మాలల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మల మైసయ్య,మానవ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు సంద్ర సుదర్శన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి



**శివ్వంపేట ప్రజాజ్యోతి జులై 06 :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణి లో వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి,మాట్లాడుతూ వామపక్ష పోరాటాల ఫలితంగా గ్రామీణ పేదలకు వందరోజుల ఉపాధి హామీ పథకం ఏర్పడిందని అన్నారు.90% కేంద్రం నిధులు కేటాయిస్తూ పది శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులతో గ్రామీణ పేదలకు వంద రోజులు పని కల్పించడం జరుగుతుందని దాని ద్వారా పేదలు తమ జీవితాల్లో వెలుగులు తెచ్చుకుంటున్న సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ఆ పథకాన్ని పరోక్షంగా నిర్వీర్యం చేయడానికి కుట్ర చేసిందని ఆరోపించారు.మహాత్మా గాంధీ పేరు తొలగించి వికసిత భారత్ గ్యారంటీ రోజ్ గార్ అభిజిత్ మిషన్ రూరల్ ( ఎదీ+=ూవీ+) పేరు మార్చి కేంద్రం 60 శాతం నిధులు,రాష్ట్రం 40% నిధులతో పథకం నడపాలని నిబంధన పెట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్రాల నిధుల లేమితో 40% కేటాయించలేక క్రమంగా ఉపాధి హామీ పథకాన్ని పేదలకు లేకుండా చేయడం జరుగుతుందని అన్నారు.ఈ పథకం రద్దుచేసి యధావిధిగా పాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియూ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహిస్తుందని గుర్తు చేశారు.కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునే వరకు ప్రజాసంఘాలను ప్రజాతంత్ర వాదులను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి::

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూలై 6:** ప్రజావాణి కార్యక్రమంలో అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు సత్వరంగా, పారదర్శకంగా పరిష్కరించడానికి చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి వివరాలను తెలుసుకుని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు వినతులను అందజేసి తగిన సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో డివిజన్ వారీగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 66 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో జిల్లా కలెక్టరేట్‌లో 35, సంగారెడ్డి డివిజన్‌లో 13, ఆందోల్ డివిజన్‌లో 0, నారాయణఖేడ్ డివిజన్‌లో 6, జహీరాబాద్ డివిజన్‌లో 12 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ గారి 40వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్



**జహీరాబాద్, జూలై 06( ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణంలోని పస్తాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు, జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా॥బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజం లోని అణగారిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలను స్మరించు కుంటూ, ఆయన ఆశయా లను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్, జహీరాబాద్ మండల అధ్యక్షులు హుగ్గెల్లి రాములు, మొగుడంపల్లి మండల అధ్యక్షులు పవన్ రాథోడ్, మాజీ పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు, నియోజక వర్గ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, కౌన్సిలర్ మహేష్ కుమార్, ఏ.యం.సి డైరెక్టర్ శేఖర్, సర్పంచులు రాజ్ కుమార్, శివరాజ్, కాంగ్రెస్ నాయకులు నాయిమ్, జైరాజ్, శాంసన్, చిన్నా, మోహన్, గౌస్, జనార్దన్, సాయిలు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొని డా॥బాబు జగ్జీవన్ రామ్ గారికి ఘన నివాళులుఅర్పించారు.

## ఖబ్రస్తాన్ గేటు వద్ద కష్టాలకు ఇక చెక్?




-మొదటిపేజీ తరువాయి

ఖాలిద్ సోహెల్, ఇతర సభ్యులు కలిసి సమస్యాత్మక ప్రాంతాన్ని పరిశీలించారు. నీరు నిలిచిపోవడానికి గల కారణాలను గుర్తించి, డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయడం, వర్షపు నీరు వేగంగా వెళ్లేలా అవసరమైన సాంకేతిక చర్యలు చేపట్టాలని అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రజల నిత్యజీవితాన్ని ప్రభావితం చేసే చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయబోమని, ముఖ్యంగా ఖబ్రస్తాన్ వంటి సున్నితమైన ప్రదేశాలకు వచ్చే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా త్వరితగతిన శాశ్వత పరిష్కారం అమలు చేస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

# బీజేపీ కంగ్టి మండల్ ఇన్‌చార్జ్‌గా పట్నం మాణిక్



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 6:** భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ అసెంబ్లీ పరిధిలోని కంగ్టి మండల్ ఇన్‌చార్జ్‌గా నియమితులైన పట్నం మాణిక్ పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ..తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెనవాడే సంగప్ప, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కంగ్టి మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ఈ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ తమకు ఆశీస్సులు, సహకారం అందించాలని కోరారు.

## బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం



**జహీరాబాద్, జూలై 06( ప్రజా జ్యోతి న్యూస్ )** భారత మాజీ ఉప ప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, నవభారత నిర్మాత 'బాబు జగ్జీవన్ రామ్' గారి వర్ధంతి సందర్భంగా ఈ రోజు ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వై.నరోత్తం మాట్లాడుతూ సమాజంలో సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం, వారి అభ్యున్నతి కోసం, సామాజిక సమానత్వం కోసం అలు పెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త అని ఆయన జీవితాంతం మనందరికీ ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వామిదాస్, యం.మల్లేశం, హసన్ పర్వానా, చెంగల్ జైపాల్, జైరాజ్, అబ్రహం మాదిగ, ధన్ రాజ్, ఉల్లాసం, చిన్న, మోహన్, నిర్మల్, మైకేల్, పవన్ రాథోడ్, కె.మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరక్షణ అందరి బాధ్యత..!



**జహీరాబాద్, జూలై 06( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా, ఝరాసంగం: జగద్గురు ఆదిశంకరాచార్యుల ఆధ్యాత్మిక సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, భారతీయ సంస్కృతి, సనాతన ధర్మంపై చైతన్యం కల్పించేందుకు నిర్వహిస్తున్న "ఆదిశంకరా చార్య వైభవం" రథయాత్ర సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి చేరుకుంది. ఈ రథయాత్రను ఈ ఏడాది ఏప్రిల్ 21న హైదరాబాద్ లోని తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, పీఠాధిపతుల సమక్షంలో ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర సహ దేశంలోని పలు ప్రాంతాల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని విస్తరించడ మే యాత్రప్రధాన ఉద్దేశం. బర్దిపూర్ చేరుకున్న రథయాత్రకు గ్రామస్తులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆదిశంకరా చార్యుల విగ్రహాన్ని పల్లకిలో ఊరేగించి, వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహామండ లేశ్వర్ డాక్టర్ సిద్ధేశ్వరా నందగిరి స్వామి మాట్లాడుతూ, ధర్మరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆదిశంక రాచార్యుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపు నిచ్చారు.

# హత్నూర లో రోడ్డుపై గుంతలు పూడ్చివేత హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**హత్నూర 7 జూలై (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని కాసాల గ్రామంలో గుంతల మయమైన రోడ్డును గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను సిమెంట్ తో సోమవారం పూడ్చి వేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు గుంతలమయం కావడంతో వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.వార్డు సభ్యులు పాముల అనిత భాస్కర్, కోర ప్రమీలరామచందర్ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రామచంద్రయ్య ఆధ్వర్యంలో దౌల్తాబాద్ నుండి కాసాల వెళ్లి రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చివేశారు. గ్రామ సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమ కార్యక్రమాల ప్రచారంపై ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

నర్సింగ్ అధికారుల నియామకాలు, వైద్య విద్యలో అవకాశాల విస్తరణ, స్వయం సహాయక సంఘాల బలోపేతం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, మహిళల ఆరోగ్య భద్రత, ఆర్థిక స్వావలంబన, సామాజిక పురోగతికి అనేక కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. మయూరి సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై మహిళల్లో మరింత అవగాహన కల్పించి, ప్రతి అర్హులైన లబ్ధిదారునికి వాటి ప్రయోజనాలు చేరేలా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే తెలంగాణలో మహిళా కాంగ్రెస్ సంస్థాగత బలోపేతం కోసం కూడా విస్తృత స్థాయిలో చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పార్టీ సంస్థాగత కార్యాచరణ మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

## ప్రభుత్వ విప్‌లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 6: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌లుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రెవెన్యూ & గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు నరేందర్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రభుత్వ విప్‌లకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. వారు ప్రభుత్వ విప్‌లుగా విజయవంతంగా బాధ్యతలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి:

డాక్టర్ జగన్ మోహన్




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, జూలై 6:** ఈ నెల 10వ తేదీన నారాయణఖేడ్ పట్టణంలోని సాయి సంజీవని ప్రైవేట్ ఆసుపత్రిలో నిర్వహించనున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆసుపత్రి వైద్యులు డాక్టర్ జగన్ మోహన్, డాక్టర్ సుష్మ కోరారు. సోమవారం వారు ఒక ప్రకటనలో పేర్కొంటూ..సాయి సంజీవని ఆసుపత్రి 15వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 10న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో అధిక సంఖ్యలో రక్తదాతలు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. రక్తదానం మహాదానం అని, ఒక యూనిట్ రక్తం పలువురు రోగుల ప్రాణాలను కాపాడగలదని పేర్కొన్నారు. ఆరోగ్యవంతులైన యువతతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి మానవత్వాన్ని చాటాలని కోరారు.

# ఆపన్నులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**11మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా??సిద్ధం. ఉజ్వల్ రెడ్డి**

**జహీరాబాద్, జూలై 06( ప్రజా జ్యోతి న్యూస్ )** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసాగా నిలుస్తోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.సిద్ధం ఉజ్వల్‌రెడ్డి అన్నారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలోని ఆయన నివాసంలో జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన 11మంది లబ్ధిదారులకు మాజీ టీజీఐడీసీ చైర్మన్ తన్వీర్‌తో కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.సిద్ధం ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ, అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఊరట నిస్తోందన్నారు. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల ఆరోగ్య సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత బలోపేతం చేసి అనేక వ్యాధులకు ఉచిత వైద్య సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం ఈ పథకం ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ సహాయ నిధి చెక్కుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి,



డా.సిద్ధం ఉజ్వల్ రెడ్డిలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ యునూస్, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, జాఫర్, జావిద్, జహంగీర్, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, రాంచందర్, అశ్విన్ పాటిల్, సునీల్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ వేగవంతం చేసి వంద శాతం పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**






**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూలై 6:** రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడంతో పాటు, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓ ఎస్), సహాయ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఏఈఆర్ఓ ఎస్)తో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జూన్ 25 నుంచి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభించామని, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. ఓటర్లు పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి సేకరించి, సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) యాప్‌లో వెంటనే డిజిటైజేషన్ చేయాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో వివరాల నమోదులో ఓటర్లకు అవసరమైన సహాయం అందించేందుకు వాలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. డిజిటైజేషన్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, ఖచ్చితత్వంతో పూర్తి చేసి, అనంతరం పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను చేపట్టాలని ఆదేశించారు. డిజిటైజేషన్ పనుల్లో బూత్ స్థాయి అధికారులకు సూపర్వైజర్లు, వాలంటీర్లు పూర్తి సహకారం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 94 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని, ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ కూడా కొనసాగుతోందని తెలిపారు.రేపటి లోగా వంద శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేస్తామని, అనంతరం పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా చేపడతామని చెప్పారు. జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విజయవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట చేనేత సంఘంలో యువతరానికి పట్టం?

**ఏకగ్రీవమైన పాలకవర్గం..**

**నేడు అధ్యక్ష ఎన్నికపై ఉత్కంఠ**

**అందోలు, (ప్రజాజ్యోతి):** జోగిపేట హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఈ నెల 10న జరగాల్సిన పాలకవర్గ ఎన్నిక ఏకగ్రీవం కావడంతో పోటీ అవసరం లేకుండా పోయింది. అయితే ఇప్పుడు అందరి దృష్టి మంగళవారం జరగనున్న అధ్యక్ష, ఉపాధ్యక్ష, కోశాధికారి, ప్రధాన కార్యదర్శి ఎన్నికలపైనే కేంద్రీకృతమైంది. ముఖ్యంగా అధ్యక్ష పదవి కోసం యువ నాయకుల మధ్య పోటీ నెలకొనడం చేనేత వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. మొత్తం 13 నామినేషన్లు దాఖలుకాగా, నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 9 మంది మాత్రమే బరిలో మిగిలారు. దీంతో ఎన్నికల అధికారి విజారత్ అలీ వారిని ఏకగ్రీవంగా ఎన్నికైన డైరెక్టర్లుగా ప్రకటించి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో అనంత్ రాజ్ పద్మ, కోట కుమారస్వామి, గొంగ కిష్టయ్య, చిట్యాల మధు, తాటికొండ వెంకటేశం, పడిగె సత్యనారాయణ, మెట్టు రమేష్‌తో పాటు మహిళా కేటగిరీలో బందారు లక్ష్మి, మంత్రి ఇందిరా ఉన్నారు. గుజ్జరి రవి, పుల్లం శ్రీనివాస్, పద్మ సుధీర్, గొంటాల రాణి తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది.

**అధ్యక్ష పదవిపై ఆసక్తికర పోటీ**

పాలకవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా ముగిసినప్పటికీ అధ్యక్ష పదవి కోసం తాటికొండ వెంకటేశం, మెట్టు రమేష్, చిట్యాల మధు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఈ ముగ్గురూ చేనేత కుటుంబాల నుంచి ఎదిగిన యువ నాయకులే కావడం విశేషం. సంఘంలో కొత్త నాయకత్వానికి



అవకాశం ఇవ్వాలన్న అభిప్రాయం సభ్యుల్లో వ్యక్తమవుతుండగా, యువతకు బాధ్యతలు అప్పగించాలనే చర్చ జోరుగా సాగుతోంది.

**మార్పు వైపు చేనేత సంఘం..?**

ఎన్నో ఏళ్లుగా సంఘంలో అనుభవజ్ఞుల ఆధిపత్యం కొనసాగిన నేపథ్యంలో ఈసారి యువ నాయకత్వం ముందుకు రావడం చేనేత కార్మికుల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. కొత్త పాలకవర్గం సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, మార్కెటింగ్, ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. మంగళవారం జరిగే కార్యవర్గ ఎన్నికతో జోగిపేట చేనేత సహకార సంఘానికి కొత్త సారథ్యం ఎవరు వహిస్తారన్నది తేలనుంది. అధ్యక్ష పదవితో పాటు ఉపాధ్యక్షుడు, కోశాధికారి, ప్రధాన కార్యదర్శి పదవులు ఎవరికి దక్కనున్నాయన్న అంశం ప్రస్తుతం చేనేత వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్న కల్హేర్ మండలం మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి

**కల్హేర్. 6.జూలై. ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం మార్డి గ్రామానికి చెందిన వెటర్నరీ వైద్యుడు.గుర్రపు సాయిలు కుమార్తెల నూతన వస్త్రధారణ కార్యక్రమం కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మండలం మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి నూతన దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ



జనార్దన్. దంపతులు, ఏఎస్ఐ నారాయణ., జలంధర్, భూమిరెడ్డి, దత్తురామ్ రెడ్డి, గుర్రపు సాయిలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అతిథులు కుటుంబ సభ్యులను అభినందిస్తూ, ఇలాంటి శుభకార్యాలు కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

# వెలుగొందిన మానవత్వం...
# వానరానికి ఘనంగా అంత్యక్రియలు





అందోల్ మండలం మన్నాపల్లి యువకుల దాతృత్వం
స్థానికంగా ప్రశంసలు

**అందోలు, (ప్రజాజ్యోతి):** మనిషి ప్రాణం విలువే ప్రశ్నార్థకంగా మారుతున్న ఈ కాలంలో ఓ మూగ జీవికి గౌరవప్రదంగా వీడ్కోలు పలికిన ఘటన అందోల్ మండలంలో మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. చనిపోయిన ఓ వానరానికి గ్రామ యువకులు, గ్రామస్తులు కలిసి అంత్యక్రియలు నిర్వహించడం స్థానికంగా చర్చనీయాంశమైంది.
అందోల్ మండలం మన్నాపల్లి గ్రామంలో గత రెండు రోజులుగా ఓ వానరం తీవ్ర అనారోగ్యంతో గ్రామంలోని ఓ చెట్టుపై కదలలేని స్థితిలో కనిపించింది. గ్రామస్తులు దానిని కిందకు దించి చికిత్స అందించాలని ప్రయత్నించినప్పటికీ, దాని చుట్టూ చేరిన ఇతర వానరాలు ఎవరినీ దగ్గరకు రానివ్వలేదు. దీంతో గ్రామస్తులు నిస్సహాయంగా చూస్తూ ఉండాల్సి వచ్చింది.
సోమవారం ఆ వానరం చెట్టుపైనే మృతి చెందగా, అనంతరం కింద పడిపోయింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ యువకులు, స్థానికులు కలిసి వానరాన్ని గౌరవంగా అక్కడి నుంచి తీసుకెళ్లి హిందూ సంప్రదాయాలను అనుసరిస్తూ అంత్యక్రియలు నిర్వహించారు. మూగజీవిపై వారు చూపిన ఆప్యాయత, గౌరవం చూసి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.
ప్రస్తుతం స్వార్థం పెరిగిన సమాజంలో తోటి మనిషి కష్టాల్లో ఉన్నా పట్టించుకోని ఘటనలు తరచూ కనిపిస్తున్న వేళ, ఓ మూగ జీవి మరణాన్ని కూడా గౌరవించి చివరి వీడ్కోలు పలికిన మన్నాపల్లి యువకుల చర్య పలువురి ప్రశంసలను అందుకుంటోంది. జీవరాశులన్నింటిపైనా కరుణ, దయ చూపాలనే సందేశాన్ని ఈ సంఘటన మరోసారి గుర్తు చేసింది.
గ్రామంలో ఈ ఘటన గురించి తెలిసిన వారు యువకుల మానవతా దృక్పథాన్ని అభినందిస్తూ, “మనిషికి మాత్రమే కాదు... ప్రతి ప్రాణికీ గౌరవం ఇవ్వాలనే సంస్కృతి ఇలాంటి సంఘటనలతో సజీవంగా ఉంటోంది” అని పేర్కొంటున్నారు.

## రెసిడెన్షియల్ హాస్టల్లో నాసిరకం భోజనం

ప్రజావాణిలో కలెక్టర్కు వినతిపత్రం సమర్పించిన
ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇన్చార్జి యం.రాజేష్




**సంగారెడ్డి, జూలై 06( ప్రజా జ్యోతి న్యూస్ )**సంగారెడ్డి జిల్లాలో రెసిడెన్షియల్ సాంఘిక సంక్షేమ హాస్టల్ లో మెరుగైన భోజనం అందించాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇన్చార్జి ఏం రాజేశ్వర్ డిమాండ్ చేశారు.
సోమవారం నాడు సంగారెడ్డి ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్కు వినతిపత్రం సమర్పించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రెసిడెన్షియల్ హాస్టల్లో భోజనం చేస్తున్న విద్యార్థులకు చిన్న చిన్న పురుగులు వస్తున్నాయని ఆయన ఆవేదనవ్యక్తం చేశారు. నాసిరకం కూరగాయలు వండు తున్నారని ఈ విషయంపై జిల్లా యంత్రాంగం కూడా తనిఖీలు చేస్తే కూడా వారు కూడా చూశారని అన్నారు. ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ మంచి భోజనం విద్యార్థులకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా యూనిఫామ్ దుస్తులు పుస్తకాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. సంగారెడ్డి జిల్లాలో పటాన్చెరువు, సంగారెడ్డి, అందోల్, జహీరాబాద్, నారాయణఖేడ్ వీటితో పాటు హత్నూర ఆయా మండలాల్లో ప్రభుత్వ హాస్టల్స్ ను జిల్లా కలెక్టర్ వెంటనే తనిఖీలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. హాస్టల్ నుంచి వెళ్లిపోతున్నారని వారికి సరియైన సౌకర్యం లేకపోవడం వలన విద్యార్థులు వెళ్లిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పునరావతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన జిల్లా కలెక్టర్ ను కోరారు.

## అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్



**సంగారెడ్డి, ప్రజాజ్యోతి జూలై 6:** అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్ అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఎలాంటి వివక్ష లేకుండా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని కోరారు. జిల్లాలోని పాత్రికేయుల దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి, నిజంగా వృత్తిపరంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అక్రిడిటేషన్ కార్డు జర్నలిస్టులకు గుర్తింపు మాత్రమే కాకుండా, విధుల నిర్వహణలో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, అక్రిడిటేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పాఠశాల రికార్డులను పరిశీలించిన ఎంఈవో బి. సురేష్



**కల్హేర్, జూలై 6 (ప్రజా జ్యోతి):** కల్హేర్ మండలంలోని మాసానుపల్లి ఎంపీపీ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) బి. సురేష్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న పరిపాలనా రికార్డులు, విద్యార్థుల హాజరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పరిశీలించి, వారి చదువు తీరుపై ఆరా తీశారు. పాఠ్యాంశాల బోధన మరింత నాణ్యంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల అభ్యాస ఫలితాలు మెరుగుపడేలా ప్రణాళికాబద్ధంగా బోధన చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు (హెచ్ఎం), ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులు భక్తి మార్గంలో పయనించాలి: సంగ్రామ్ మహారాజ్.



**కల్హ్ ర్. 6.జూలై. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్, సోమవారం: గిరిజనులు భక్తి మార్గంలో నడుస్తూ ఆధ్యాత్మిక విలువలను పెంపొందించుకోవాలని కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ పిలుపునిచ్చారు. మండలంలోని జేమ్లా తండాలో నిర్మించనున్న హనుమాన్ ఆలయానికి సోమవారం ఆయన శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడిన సంగ్రామ్ మహారాజ్, ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతతతో పాటు సత్సంకల్పాలు పెంపొందుతాయని అన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెరగాలంటే ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోవింద్ నాయక్తో పాటు తండా భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఓటు నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్.

**జయశంకర్ భూపాలపల్లి. :** స్పెషల్ ఇంటెన్సివ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం బిఎల్ఓ సదయ్య, సూపర్ వైజర్ జితేందర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, ?కలెక్టర్ రాహుల్ శర్మకు ఎన్యూమరేషన్ ఫారాలు అందచేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ పోలింగ్ కేంద్రం 79 లో ఓటు హక్కు నమోదు చేసుకున్నారు.

## జిల్లాలో “సర్” కార్యక్రమం పారదర్శకంగా జరుగుతోంది.

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

**జయశంకర్ భూపాలపల్లి :** జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం అత్యంత పారదర్శకంగా, చురుకుగా జరుగుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రక్రియ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు.?ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా కొత్త ఓటర్లను చేర్చడం, మరణించిన వారి పేర్లను ఓటరు జాబితా నుండి తొలగించడం మరియు ఓటర్ల వ్యక్తిగత వివరాల్లో అవసరమైన సవరణలు మార్పులు, చేర్పులు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.?ఫారాల పంపిణీ మరియు స్వీకరణజిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 98 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. పంపిణీ చేసిన ఎన్యూమ రేషన్ ఫారాలను పూర్తి చేసి, తిరిగి స్వీకరించే ప్రక్రియ ప్రస్తుతం వేగంగా కొనసాగుతోందని తెలిపారు.?డిజిటలైజేషన్ ప్రక్రియ సేకరించిన ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ సమాంతరంగా పకడ్బందీగా సాగుతోందని, ఇప్పటివరకు 9 శాతం డిజిటలైజేషన్ పూర్తయినట్లు తెలిపారు. దీనివల్ల ఓటర్ల జాబితా మరింత ఖచ్చితత్వంతో రూపొందుతుందని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 317 మంది బూత్ లెవల్ అధికారులు ఈ ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఓటర్లకు మరియు ప్రజలు ఏదేని సలహాలు, సూచనలకు బూతు స్థాయి సిబ్బందిని కానీ మునిసిపల్, తహసీల్దార్ కార్యాలయాలను సంప్రదించొచ్చని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపడంలో తగిన సహాయం అందిస్తారని తెలిపారు.ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియపై ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, ఇది పూర్తిగా నిబంధనలకు లోబడి, అత్యంత పారదర్శకంగా జరుగుతున్న ప్రక్రియ అని, అర్హులైన వారందరూ తమ వివరాలను సకాలంలో అందించి, ఓటు హక్కు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఓటరు నమోదు, సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ చురుకుగా భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలి

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఘనంగా నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐ టీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో జీవించాలని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని ప్రార్థించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... దేవాలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రాలుగా నిలుస్తాయని, ప్రజల్లో ఐకమత్యం, సోదరభావం, మానవతా విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ధన్వాడ గ్రామ ప్రజలు ఐక్యంగా కలిసి దేవాలయ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని అన్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్రంలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు పంటలతో సుభిక్షంగా ఉండాలని, యువతకు మంచి అవకాశాలు లభించాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.అనంతరం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబురి చేతుల మీదుగా ఆడపడుచులకు చీరలు పంపిణీ చేశారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

### ---గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్

**చొప్పదండి :** భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి, అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్ ఆధ్వర్యంలో సోమవారం ఆయనకు ఘన నివాళులు అర్పించారు. మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబూజీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా గంగాధర మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంత్రి మహేందర్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో, స్వతంత్ర భారత నిర్మాణంలో బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రక్షణ, వ్యవసాయ శాఖల మంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశాన్ని ప్రగతి పథంలో నడిపించాయని, ముఖ్యంగా హరిత విప్లవం విజయవంతం కావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.సమాజంలో అణచివేతకు గురైన దళిత, పీడిత వర్గాల హక్కుల కోసం, వారి సామాజిక సమానత్వం కోసం బాబూజీ జీవితాంతం పోరాడారని వక్తలు పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్,మాజీ జెడ్పిటిసి గునుకొండ బాబు,సర్పంచ్ లు రాచమల్ల రవి, దాసరి శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల రాజన్న, బైరిశెట్టి సంపత్,రాచమల్ల భాస్కర్,రేండ్ల రాజి రెడ్డి,కోలేపాక స్వామి,కోలేపాక మల్లేశం,తాళ్ల శ్రీనివాస్,గుండవేని తిరుపతి,ధీకొండ మధు,గంగాధర ప్రవీణ్,అత్తపురం తిరుపతి,తాళ్ల అంజయ్య,గంగాధర శ్రీకాంత్,శనిగరపు నర్సయ్య,కడారి కుమార్,లంకదాసరి చాణిక్య మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ - పీజీ కళాశాలకు జాతీయ స్థాయి “బెస్ట్ ప్లేస్‌మెంట్ అండ్ కెరీర్ డెవలప్‌మెంట్ అవార్డు- 2026”

**కరీంనగర్ :** కరీంనగర్‌కు చెందిన అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ ఱ పీజీ కళాశాల జాతీయ స్థాయి “బెస్ట్ ప్లేస్‌మెంట్ అండ్ కెరీర్ డెవలప్‌మెంట్ ? ఎడ్యుకేషన్ ఐకాన్ అవార్డు? 2026”ను సొంతం చేసుకుంది. గురుగ్రామ్‌లో నిర్వహించిన ఎడ్యుకేషన్ ఐకాన్ అవార్డ్స్?2026 కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వూటుకూరి రవీందర్ రెడ్డి ఈ అవార్డును స్వీకరించారు. ఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ భారత క్రికెటర్ సందీప్ పాటిల్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్యాభివృద్ధి, ఉత్తమ ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పిస్తున్నం దుకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా చైర్మన్ వూటుకూరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్రాభివృద్ధి, నాణ్యమైన విద్య, అత్యుత్తమ కెరీర్ అవకాశాల కల్పనకు మరింత అంకితభావంతో కృషి చేస్తామని తెలిపారు.

## శ్రమదానంతో ముళ్లపొదలను తొలగించిన వాకర్స్..

**హుజురాబాద్ :** ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా హుజురాబాద్ మునిసిపల్ పరిధిలోని సైదాపూర్ రోడ్ లో గల ఎస్సారెస్పీ కెనాల్ వాకర్స్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు శ్రమదానంతో ముళ్ళ పొదలను తొలగించారు. గత కొన్నాళ్లుగా కెనాల్ వాకర్స్ కు వాకింగ్ చేసేందుకు ముళ్ళ చెట్లు ఇతర చెట్ల కొమ్మలు గుంతలు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని సంబంధిత మున్సిపల్ అధికారులకు సిబ్బందికి వాకర్స్ నాయకులు పలుమార్లు తెలిపినప్పటికీ పట్టించుకోకపోవడంతో వారే స్వయంగా సమాధానంతో ముళ్లపదలను ఇతర చెట్ల కొమ్మలను తొలగించి బురద ఉన్నచోట మొరంతో నింపారు. కెనాల్ వాకర్స్ సుమారు వందమంది నిత్యం వాకింగ్ చేస్తూ తమకు ఎదురయ్యే ఇబ్బందులపై మున్సిపల్ సిబ్బంది దృష్టికి పలమాలు తీసుకువెళ్లిన కుంటి సాకులు చెబుతూ ముళ్లపొదలను తొలగించకపోవడంతో వాకర్స్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రైతులకు, ఇప్పల నర్సింగాపూర్, కాట్రపల్లికి కెనాల్ మీదుగా వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు లేకుండా శ్రమదానంతో రోడ్డును బాగు చేశారు. అయినప్పటికీ పెద్దపెద్ద ముళ్ళ చెట్లు అక్కడక్కడ ఈదురు గాలులకు రోడ్డుపైకి వచ్చి ఇబ్బంది కలిగిస్తున్నాయని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి పూర్తిస్థాయిలో జెసిబితో ముళ్ళ చెట్లను తొలగించి వాకర్స్ కు వాకింగ్ చేసేలా సౌకర్యాలు కల్పించాలని వాకర్స్ నాయకులు మండల యాదగిరి, రవీందర్ రెడ్డి, రవీందర్రావు, బుచ్చి రాజం, మహేంద్ర చారి, పెద్దన్న చారి, సోము, కనుకయ్య, రాజు, ఇస్మాయిల్, మొగిలి, శ్రీకాంత్, శ్రీధర్ చారి, విజేందర్ తదితరులు విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమ విజయవంతానికి రాజకీయ పార్టీలు సహకరించాలి

-మొదటిపేజీ తరువాయి

ప్రక్రియ వేగంగా కొనసాగు తుండగా, పట్టణ ప్రాంతాల్లో కూడా మరింత వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ నెల 24వ తేదీలోపు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణి,సేకరణ, డిజిటైజేషన్ ప్రక్రియను పూర్తిచేసేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హెల్ప్‌డెస్కులను ఏర్పాటు చేసి, ఫారాల నింపడంలో సహాయం చేయడంతో పాటు, స్వీకరించిన ఫారాలను వెంటనే డిజిటైజ్ చేసేలా ప్రణాళిక చేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లను చురుకుగా వినియోగించుకోవాలని, ఓటర్లకు అవగాహన కల్పించి కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని కలెక్టర్ సూచించారు. అలాగే, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటైజేషన్ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల నుంచి అవసరమైన సూచనలు, సలహాలు స్వాగతిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, ఈఆర్వోలు, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ బెయిల్ పిటిషన్పై ముగిసిన వాదనలు

### తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

**హైదరాబాద్ :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కొడుకు, పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ బెయిల్ పిటిషన్పై హైకోర్టు లో వాదనలు ముగిసాయి. కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. నిందితుడు బండి భగీరథ్ తండ్రి కేంద్రమంత్రి కాబట్టి కేసుపై ప్రభావం చూపుతుంది. బండి భగీరథ్ జైల్లో ఉన్నప్పుడే కేసు ఇన్వెస్టిగేషన్ పారదర్శకంగా జరుగుతుంది.. బెయిల్పై బయటకు వస్తే సాక్షులు స్టేట్మెంట్ ఇవ్వడానికి నిరాకరించే అవకాశం ఉంది దర్యాప్తు దశలో ఉన్నప్పుడు బెయిల్ ఇవ్వొద్దని బాధితురాలి తరుపు లాయర్ వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు ముగిసాయి. నిందితుడు బండి భగీరథ్కు బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశముందని పేట్ బషీరాబాద్ పోలీసులు కౌంటర్ వేసారు.

## ట్రాన్స్ జెండర్స్ స్వయం ఉపాధితో రాణించాలి

**జయశంకర్ భూపాలపల్లి :** ట్రాన్స్‌జెండర్ల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ?ఈఆర్ఎస్ పథకం కింద మహిళా శిశు, వయోవృ ద్ధులు, ట్రాన్సజెండర్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈఆర్ఎస్ పథకం కింద ఎంపికైన ఒక ట్రాన్స్‌జెండర్ కు 75 వేల రూపాయల ఆర్థిక సహాయపు చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... ?ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధితో రాణించాలని సూచించారు. సమాజంలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం, ట్రాన్స్‌జెండర్‌ల సామాజిక, ఆర్థిక సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్‌లు సమాజంలో ఎవరికీ తీసిపోకుండా గౌరవప్రదమైన జీవనం గడపాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. వారు స్వయం ఉపాధి రంగాలలో స్థిరపడి, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గుర్తుచేశారు.?ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని, వ్యాపార లేదా ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని లబ్ధిదారునికి సూచించారు. ట్రాన్స్‌జెండర్లు ఆర్థిక స్వావలంబన సాధించి సమాజంలో ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. జిల్లాలోని అర్హులైన